# నవనాయక ఫలితాలు

## భవిష్య భారతం - 2023-24

**రాజు – బుధుడు :–** అధికారంలో ఉన్నవారు విభజించి పాలించుట, వ్యాపార ధోరణిలో ప్రభుత్వాలు నడుపుట. ప్రపంచ నాయకులు, దేశ నాయకులు, రాష్ట్ర నాయకుల మధ్య అభిప్రాయాల భేదాలు తలెత్తుతాయి. అధిక పన్నులు విధించాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. సామాన్య మానవుడికి తినడానికి, తాగడానికి, నివసించడానికి అయ్యే ఖర్చులు అందుబాటు ధరలో ఉండవు. ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తూ ప్రభుత్వ అధికారులు సక్రమంగా పనిచేయగలుగుతారు. ఎన్నడూ లేనివిధంగా ఒక క్రమశిక్షణలో హింసించే ధోరణిలో అందరూ తమ తమ వృత్తులను, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. భారతదేశం తీసుకున్న కీలక నిర్ణయాల తాలూకు పరిణామాలు ఎదుర్కోవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. దీని మూలంగా దేశాల మధ్య పోరుకి కారణమవుతుంది. ఆయుర్వేదము, జ్యోతిశ్శాస్త్రము, వైద్య శాస్త్రము మొదలగు అరుదైన శాస్త్రాలకు ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇటువంటి వాటిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరుపున మద్దతు లభిస్తుంది. దేశ ఆహార పద్ధతులలో మార్పులు చోటుచేసుకుంటాయి. పూర్తిస్థాయిలో ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో మార్పులు సంభవిస్తాయి. ప్రపంచ స్థాయిలో దేశాలకు దేశాల మధ్య స్నేహం కాకుండా వ్యాపారధోరణి ఆలోచనలు తలెత్తుతాయి. చిన్నవాళ్ళ నుండి పెద్దవాళ్ళ వరకు ఆరోగ్య నియమాలు పాటించాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. నూనె లేకుండా వంటలు చేసుకోవలసిన పరస్థితి సంభవిస్తుంది (ఆరోగ్య నియమం కాదు నూనె కొనలేని పరిస్థితులు ఏర్పడుతాయి.) చర్మ వ్యాధులు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు ఎక్కువవుతాయి. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. పెద్ద నాయకులు సభలు ఏర్పాటు చేసినప్పుడు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది, (అపశృతులు సంభవించే అవకాశం ఉంది). సెక్యూరిటీ ఇబ్బందులు వస్తాయి. ప్రముఖ నాయకులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతాయి.

**ధాన్యాధిపతి – శని :–** అన్నదాన సత్రాలు అధికమవుతాయి. లోకంలో కనివిని ఎరుగనటువంటి, ఎన్నడూ లేనటువంటి స్థాయిలో వృద్ధాశ్రమాలు అభివృద్ధి చెందుతాయి. స్వంత ఇంటి కన్నా ఓల్డేజ్ హోమ్‌కి వెళ్ళి తమ శేషజీవితాన్ని గడపాలనుకున్నవారికి శుభవార్త, ప్రశాంతమైన జీవితాన్ని పొందగలుగుతారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ధాన్యం అపరాల దిగుబడి తగ్గుతుంది. ఆహారంలో పౌష్టికమైన విలువలు తగ్గిపోతాయి. పురుగుమందులు ఎక్కువగా ఉపయోగించబడిన పదార్థాలను స్వీకరించి తద్వారా అనేకరకాలైన రోగాలకు గురయ్యే అవకాశం ఉంది. మన సంస్కృతికి విరుద్ధమైన పోషకవిలువలు లేని రకరకాల ఆహారపదార్థాలు, పానీయాలు మార్కెట్‌లో చలామణి అవుతాయి. ఉచిత సేవాకేంద్రాలలో కూడా వాణిజ్యపరమైన వాతావరణం చోటుచేసుకుంటుంది. నువ్వులు, జొన్నలు, రాగులు, ఉలువలు అందుబాటులో ఉంటాయి. పశుదాణాకు కొరత ఏర్పడుతుంది. అకాల వర్షాల వల్ల, వడగళ్ళవాన వల్ల, ఈదురు గాలుల వలన ధాన్య సంపదకు, పంటలకు ఇబ్బందులు ఏర్పడుతాయి. వివిధ రకాలైన పంట పొలాలకు నష్టం కలుగుతుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి :
84669 32224, 32225, మరియు www.mulugu.comలో చూడండి.

**అర్ఘ్యాధిపతి – గురువు :–** వేదాధ్యయనం బాగా జరుగుతుంది. తిరిగి వేదాభ్యాసాన్ని ఆశ్రయించేవాళ్ళు అధికమవుతారు. వేదమంత్రాలతో దేవాలయాలు అభివృద్ధి చెందుతాయి. దేశంలోనూ, రాష్ట్రంలోనూ అతివృష్టి, అనావృష్టి కొనసాగుతుంది. అంతరిక్ష ప్రయోగాలు, అంతరిక్ష ప్రయాణాలలో అపశృతులు చోటుచేసుకుంటాయి. ప్రజలలో దానగుణం పెరుగుతుంది. వేదపాఠశాలలు పునరుద్ధరించబడతాయి, పున:ప్రారంభించబడతాయి. అరుదైన శాస్త్రాలను సంరక్షించుకునే ప్రయత్నాలు జరుగుతాయి. అధికంగా పిల్లలలో అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన విద్యను నేర్చుకోవాలనే ఉబలాటం పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న నేపథ్యంలో ఆలోచిస్తారు. పిల్లల విద్యాభ్యాసం గురించి అధిక ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి.

**మేఘాధిపతి – గురువు :–** అతివృష్టి, అనావృష్టి, అధికంగా పిడుగుపాటులు, వడగళ్ళ వానలు సంభవం. సముద్రంలో ఆటుపోట్లు ప్రపంచస్థాయిలో చర్చనీయాంశంగా మారుతుంది. దీనికి ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికీ ఆస్తి నష్టం తప్పదు. జలప్రళయాలు వస్తాయి. ఆస్తినష్టం సంభవిస్తుంది. సముద్రమధ్య దీవులకు యమగండ కాలం దాపురిస్తుంది. భూకంపాలు అధికమయ్యే అవకాశం ఉంది. ప్రకృతి నిర్దయ ప్రపంచానికి తీవ్ర విషాదాన్ని మిగులుస్తుంది. సునామీలు, హరికేన్స్ వచ్చే అవకాశం ఉంది. అగ్నిపర్వతాలు పేలడం సర్వసాధారణం అవుతుంది.

**మంత్రి – శుక్రుడు :–** మంత్రిత్వం బ్రాహ్మణ గ్రహమైన శుక్రుడికి రావడం మంచిదే. పాలకుల ఆలోచనా విధానం, అభివృద్ధికి వ్యూహాలు బాగుంటాయి.అయితే ఆచరణలో మాత్రం తగిన ఫలితాలు రావు. అధికార పక్షానికి, విపక్షాలకు ఎన్నడూ లేని విధంగా సంగ్రామం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో కర్ఫ్యూ విధించే అవకాశం ఉంటుంది. ముఖ్య నాయకులైన వారి అసహజ మరణం తీవ్రవిషాదానికి దారితీస్తుంది. పండ్లు, పూలు, స్వీట్లు, మద్యం అధిక ధరలు కలిగి ఉంటాయి. విదేశీ వివాహాల వ్యామోహం అన్ని హద్దులను దాటిపోతుంది. పర్వతప్రాంతాలలో దుస్సంఘటనలు సంభవిస్తాయి. ప్రేమ వివాహాలు, విడాకులు తీసుకునే వారి సంఖ్య అధికమవుతుంది. మారుపెళ్ళిళ్ళ ప్రస్తావన నిత్యకృత్యంగా మారుతుంది. కవులు, కళాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. చిన్నపిల్లలు కళాసాంస్కృతిక వైజ్ఞానిక రంగాలలో అద్భుతంగా రాణిస్తారు. బాలమేధావులను చూసి ప్రపంచం దిగ్భ్రాంతికి లోనవుతుంది. కులమతవర్గ వివక్షణలు అధికమవుతాయి. మత మార్పిడిలు ప్రధాన ప్రస్తావనాంశమై దేశాన్ని ఒక కుదుపు కుదుపుతాయి. మద్యం వినియోగం అధికమవుతుంది, అందువల్ల జరిగే అనార్థాలు చరిత్రలో చీకటి అధ్యాయాలుగా మిగులుతాయి. అనేక రంగాలలో రాజకీయంగా, సామాజిక రంగాలలో, నేరచరిత్రలో స్త్రీల పాత్ర గణనీయంగా పెరుగుతుంది. భార్యా బాధితులు అధికమవుతారు. యువతీయువకులు విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి, మన సంస్కృతి సాంప్రదాయాలకు దూరంగా ఉంటారు. యువత డ్రగ్స్, మద్యం, విహారయాత్రల వలన నిర్వీర్యమవుతారు.

**సైన్యాధిపతి శుక్రుడు :–** రక్షణ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటుంది. సైనికుల వలన దేశానికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. చాలా ప్రదేశాలలో ప్రభుత్వానికి పోటీగా తీవ్రవాద శక్తులు బలోపేతమవుతాయి. హ్యాకర్స్ వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. కీలకమైన సమాచారం బయటకు వచ్చే అవకాశం ఉంది. ఆంతరంగిక భద్రతా వ్యవస్థకు గడ్డుకాలం. జైలు నుండి పారిపోయే ఖైదీల సంఖ్య అధికమవుతుంది. స్త్రీలు అనేక రంగాలలో విశేషంగా రాణిస్తారు. క్రీడా, వైద్య, సాంస్కృతికరంగాలలో స్త్రీలకు అఖండమైన ఖ్యాతి వస్తుంది.

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి :
84669 32224, 32225, మరియు www.mulugu.comలో చూడండి.

స్త్రీలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, వేధింపులు అధికమవుతాయి. స్త్రీల రక్షణ కోసం చట్టాలు కొద్దిపాటి ప్రయోజాన్ని మాత్రమే అందించగలుగుతాయి. విడాకులు తీసుకునే వారి సంఖ్య పెరుగుతుంది. మారణాయుధాల వినియోగం, కొనుగోలు, రక్షణ బడ్జెట్ అధికమవుతుంది. సైన్యాధిపత్యం శుక్రుడికి వచ్చిన కారణం చేత రక్షణ రంగం బలపడుతుంది. అద్భుతమైన వ్యూహాలు రచించి, శత్రుదేశాలకు కొరకరాని కొయ్యగా తయారవుతుంది. సెక్యూరిటి రంగంలో స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తారు. చాలామంది స్త్రీలు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ కు ఎంపికవుతారు. కరాటే, మార్షల్ ఆర్ట్స్, షూటింగ్, స్విమ్మింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర క్రీడారంగాలలో స్త్రీలు బాగా రాణిస్తారు.

**రసాధిపతి – బుధుడు :–** ప్రజాపోరాటాలు అధికమవుతాయి. బంగారంతో సహా లోహాలు అన్ని కూడా ధర కలిగి ఉంటాయి. పెట్రోలు, డీజిల్ హింసాత్మక సంఘటనలలో ప్రధానపాత్ర పోషిస్తాయి. మారణాయుధాల వినియోగం అధికమవుతుంది. చింతపండు, నూనె, దాల్చినచెక్క, అల్లం, నెయ్యి, పాలు, పెరుగు, హోమ ద్రవ్యాలు, పూజాసామాగ్రి, అలంకార సామాగ్రి, ఆయుర్వేద వనమూలికలు ధర కలిగి ఉంటాయి. ఆయుర్వేద, హోమియోపతి వైద్యులకు అనుకూల కాలం. చేతివృత్తి పనుల వారికి ఎంతో కొంత ఊరట లభిస్తుంది. సాంప్రదాయ వస్తువులకు, సామాగ్రికి ఆదరణ పెరుగుతుంది.

**నీరసాధిపతి – చంద్రుడు :–** చంద్రునికి నీరసాధిపత్యం వచ్చినందున నిజమైన సాహిత్య కళాకారులకి గుర్తింపు లభిస్తుంది. ప్రజల ఆదరణ లభిస్తుంది. అవార్డులు, రివార్డులు లభిస్తాయి. ఉన్నతస్థాయిలో ఉన్నవారికి ఇబ్బందులు ఏర్పడుతాయి. ముఖ్య స్థానాలలో ఉన్న నాయకులపై లైంగిక ఆరోపణలు, స్కామ్‌లు, ఇతర ఆరోపణలు ఎదుర్కోవలసిన పరిస్థితులు ఉంటాయి. మనం దాచిపెట్టుకున్న సొమ్ము మనకు అందకుండా ఎక్కడ ఉందో అని రోజూ బాధపడుతున్నవారికి ఒక శుభవార్త అందుతుంది. వాళ్ళ డబ్బులు ఎవరు కొట్టేశారో, ఏ బడాబాబుల దగ్గర ఉన్నాయో బట్టబయలు అవుతుంది. దంతాలకు సంబంధించి ఇబ్బందులు అధికమవుతాయి. తైవాన్, ఆఫ్ఘనిస్తాన్ తదితర దేశాలలో ప్రకృతి బీభత్సాలు అధికంగా ఉంటాయి. అగ్నిపర్వతాలు విస్ఫోటనం చెందే అవకాశం ఉంది. ప్రకృతి ముందు మానవుడు బలహీనుడని మరోసారి రుజువు అవుతుంది. కలుషితమైన ఆహారం, పానీయాలు అందరికీ అందుబాటులో ఉంటాయి. మీకు అమ్మాయా ? అబ్బాయా ? అని అడగడం మానేసి భార్యాభర్తలలో ఎవరికి డిప్రెషన్ ఉంది అనే మాటలు ఎక్కువవుతాయి. ఆత్మహత్య ధోరణి ప్రపంచ స్థాయిలో అధికమవుతుంది. మంచినీళ్ళు తాగటం కూడా ఓ పెద్ద వరంగా మారుతుంది.

**సస్యాధిపతి చంద్రుడు –** జల ఉపద్రవాల వల్ల అనేక ప్రాంతాల్లో బీభత్సం సంభవిస్తుంది. కంట్లో నీళ్ళు, ఇంట్లో నీళ్ళు, త్రాగేందుకు మాత్రం నీళ్ళు దొరకవు. చంద్రుడికి సస్యాధిపత్యం రావడం వలన కళా సంబంధమైన, వినోద సంబంధమైన విషయాలు ప్రజలకు వైషమ్య సందేశాలను అందజేస్తాయి. భార్యాభర్తల మధ్య, యువతీయువకుల మధ్య ఈ ప్రభావం అధికంగా ఉంటుంది. వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారుతుంది. కన్నవారి ప్రేమాభిమానాలు, రక్తసంబంధీకులు ప్రేమానురాగాలను సైతం తూకం వేసి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. వాణిజ్య పంటలకు మద్దతు ధర లభించదు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు చలామణిలో ఉంటాయి. అన్నిరకాల ధాన్యం, నిత్యవసర సరుకుల ధరలు విశేషంగా పెరుగుతాయి. బంగారం, వెండి ధరలు హెచ్చుగానే ఉంటాయి. దేశ ఆర్థికపరిస్థితి వెనుకంజలో ఉంటుంది. భగవంతుడి అనుగ్రహం చాలా ముఖ్యమైనది.

## శుభప్రదమైన కంకణాలు - శక్తివంతమైనవి

| | |
|---|---|
| అష్టగణపతి పీఠం | - వాస్తుదోషాలు నశిస్తాయి, అనవసర వివాదాలు పోతాయి. |
| స్వర్ణాకర్షణ భైరవయంత్రం | - ఐశ్వర్యసిద్ధికి, దారిద్ర్య నిర్మూలనకు, వ్యాపార అభివృద్ధికి ఉపకరించు యంత్రం. **(11,21,41రోజులు పూజించాలి)** |
| శక్తి కంకణం / రూపు | - వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యారంగంలో మంచిస్థితి. |
| పాశుపత కంకణం / రూపు | - ఉద్యోగప్రాప్తి - వివాహప్రాప్తి, విఘ్నాలు నశిస్తాయి. |
| మహాపాశుపత కంకణం / రూపు | - శక్తివంతమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు. |
| సౌరకంకణం / రూపు | - రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. |
| కుబేర కంకణం / రూపు | - మంచి శకునం - డబ్బులు దాచేచోట, వ్యాపార ప్రదేశంలో ఉంచడం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు. |
| ఇంద్రాణి రూపు | - రూపు మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్రగ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి. |
| కాలభైరవ రూపు | - ఏలిననాటి శని నడుస్తున్నవాళ్ళు, శని మహర్దశ నడుస్తున్నవాళ్ళు మెడలో ధరించాలి, శనిదోషం పోతుంది. జనాకర్షణ ఏర్పడుతుంది. |
| మేధోదక్షిణామూర్తిరూపు | - రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమమైనది. |

శ్రీమతి ములుగు శివజ్యోతి గారి అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి :
84669 32224, 32225, మరియు www.mulugu.comలో చూడండి.

## శుభప్రదమైన కంకణాలు - శక్తివంతమైనవి

| | |
|---|---|
| సర్పదోష నివారణా కంకణం / రూపు | - సర్పదోషాలు పోతాయి, పిల్లల అభివృద్ధి ఆస్తుల రూప అభివృద్ధి, వివాహ సమస్యలు పోతాయి. |
| సుబ్రహ్మణ్య పాశుపత కంకణం / రూపు | - కోర్టులలో విజయం, సంతానప్రాప్తి, వివాహప్రాప్తి, వ్యాపారంలో కలుసుబాటు కలుగుతుంది. |
| కౌముది | - వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వంశాభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. |
| వీరఖడ్గము | - నరదృష్టి, బంధుఘోష, గాలి, ధూళి, మంత్ర ప్రయోగాలు రాకుండా అడ్డుపడుతుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. |
| రాహుకేతుగ్రహదోష పరిహార కంకణం / రూపు | - నరఘోషను నివారించి, ఆర్థిక, ఉద్యోగ, ఆరోగ్య కంకణము / రూపు విషయాలలో మేలు కలుగజేస్తుంది. 12 రకాల సర్పదోషాల నుండి విముక్తి కలుగుతుంది. |

**ఈ కంకణాలు, రూపులు అత్యంత శక్తివంతమైనవి. మహాపుణ్యక్షేత్రంలో 41 రోజులు పూజలు, హోమాలు చేసినవి.**

### ఐశ్వర్యనాగిని

ధనాకర్షణకు, ధనప్రాప్తికి దీనిని ఉపయోగిస్తారు. ఇది చాలా పురాతనమైనది. స్థిరచరాస్తుల అభివృద్ధికి, ధనప్రాప్తికి ఇది అత్యంత విశిష్టమైనది. దీనిని నీళ్ళలో కలిపి వాడుకోవాలి. ఈ ఐశ్వర్యనాగిని దేవతా వృక్షముల నుండి, సర్వదేవతా వృక్షాల నుండి తయారుచేయబడినది. 3 చెంచాల పొడిని రాత్రిపూట లీటర్ నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసికోటలోగాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలోగాని పోయాలి. ప్రతిరోజూ ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు, పిల్లలు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజాల దగ్గర ప్రతి గదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతి రుమాలులో ఈ పొడిని వేసి, పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. రెండు రోజులకొకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. ప్రతి రోజూ స్నానం చేసేటప్పుడు బొక్కెనలో రెండు చెంచాలు ఐశ్వర్యనాగిని పొడిని వేసి స్నానం చేయాలి. ఇది చాలా ముఖ్యమైనది. (తలస్నానం చేయకూడదు). ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.